


ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం జనవరి 22 , 2024 4 పేజీలు


# ఎస్.ఎస్.ఆర్.-2024ను పకడ్బంధీగా నిర్వహించాలి



### ◆ ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్ష్మతి నాయక్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 18 సం॥లు వయస్సు నిండిన వారితో పాటు దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసి స్పష్టమైన జాబితా రూపొందించాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి.భారతి లక్ష్మతి నాయక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ గల అక్స్ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 335, 336, 337, 338 పోలింగ్ కేంద్రాలు, మందమర్రి మండలం కోటేశ్వరరావుపల్లెలో ఏర్పాటు చేసిన 4, 5, తిమ్మాపూర్ ఏర్పాటు చేసిన 2 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ స్పష్టమైన ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వయస్సు నిండిన అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకోవడంతో పాటు జాబితాలో మార్పులు, సవరణల కొరకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రజలందరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని, 18 సం॥ల వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1,



2024ను ప్రామాణికంగా తీసుకొని నూతన ఓటరు నమోదు చేయడం జరుగుతుందని, మరణించిన వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసులు జారీకి చర్యలు తీసుకోవాలని, పేరు, చిరునామా మార్పులు, సవరణలను పూర్తి స్థాయిలో సవరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 6న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాపై ఈ నెల 22వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి ఫిబ్రవరి 2వ తేదీలోగా అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి 8వ తేదీన తుది ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్, మందమర్రి మండలాల తహశీల్దార్లు వనజారెడ్డి, చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వివేక్ భూమిపూజ

**మందమర్రి టౌన్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణానికి చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి వివేక్ మాట్లాడుతూ రోజూ వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే మందమర్రి మండల కేంద్రం ప్రధాన మార్కెట్లో సామాజిక మరుగుదొడ్లు లేక ప్రజలు పడుతున్న అవస్థలు త్వరలోనే తొలగనున్నాయని అన్నారు. మండలంలోని చుట్టూ ఉన్న గ్రామాల నుండి నిత్యం పాలు పోసెందుకు, కూరగాయలు అమ్మేవారు, దుకాణాల్లో పని చేస్తున్న మహిళలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని, మార్కెట్ కు వచ్చే వారికి కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లను నిర్మించాలని గత ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సొతుకు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, తుంగపిండి రాజేష్, మున్సిపల్ కమిషనర్ గాదె రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా పోరాటాలతో నే అదిలబాద్ నుండి ఆర్మూర్ రైల్వే లైన్ సాధ్యం

### సాధన కమిటీ అధ్యక్షులు కె నారాయణ యాదవ్

**అదిలాబాద్ జనవరి 21 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పోరాటాలతోనే అదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే లైన్ సాధ్యమవుతుందని రైల్వే లైన్ సాధన కమిటీ అధ్యక్షులు కే నారాయణ అన్నారు. ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ సాధన కమిటీ అధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని రాజకయ పార్టీల అఖిలపక్ష ముఖ్య నేతలు సీపీఐ, సిపిఎం, సీపీఐ ఎం ఎల్, ప్రజాపంథ కాంగ్రెస్, టీడీపీ,నాయకులు పాల్గొని ప్రసంగించారు ప్రజా పోరాటాలతోనే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. ఈ సంధ్భంగా సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు నారాయణ యాదవ్ మాట్లాడతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెనుక బడిన జిల్లా అభ్యిద్ధి చెందాలంటే రైల్ లైన్ అదిలబాద్ నుండి ఆర్మూర్ వరకు అవసరం ఉందనని అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వా నివేదిక ప్రకారం అదిలాబాద్ నుండి పఠాన్ చేరు ఉందని ఇలా మకు అవసరం లేదని అదిలాబాద్ నుండి ఆర్మూర్ రైల్వే లైన్ అవసరం ఉందని సూచించారు. తక్కువ సమయంలో తక్కువ బడ్జెట్ తో అవుతుందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజా పోరాటాల వైపు అడుగులు ముందుకు సాగుతాయని దీనికి ప్రభుత్వాలే బాధ్యతా తీస్కోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాలు మల్లేష్, సీనియర్ నేత బండి దత్తత్రి,కాంగ్రెస్ పార్టీ నేత జి నగేష్,టీడీపీ నేత రఫిక్, ప్రజా పంథ నాయకులు జగన్,డిఎస్పీ అధ్యక్షులు అగ్గిమల గణేష్, సాధన కమిటీ కార్యదర్శి నిమ్మల నరేందర్,విద్యార్థి యువజన సంఘాల కన్వీనర్ మెస్రం భాస్కర్, లక్ష్మిమన్, శ్రీనివాస్, మహిందర్, వరుణ్, రాజు ఆంజనేయులు,వివిధ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్ధవంతంగా నిర్వహించాలి

## - ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్




**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం- 2024 ను సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి. భారతి లక్పతి నాయక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు,ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రతి నియోజకవర్గానికి చెందిన 5 మంది బూత్ స్థాయి అధికారులు, 2 మంది బి.ఎల్.ఓ. సూపర్వైజర్లతో నిర్వహించిన సమావేశంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం అసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, రాహుల్జ్, హేమంత్ బొర్కడే, అశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు బి.రాహుల్, సబావత్ మోతిలాల్, దీపక్ తివారి, దాసరి వేణు, ఫైజన్ అహ్మద్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలంటే ఓటరు జాబితాలో పకడ్బంధీగా రూపొందించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం-2024లో భాగంగా 6, 7, 8 ఫారముల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేని 100 శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. 18, 19సం॥లు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వయస్సు అర్హత గల దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024ను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రీ-రివిజన్ యాక్టివిటీ, రివిజన్ యాక్టివిటీలుగా విభజించడం జరిగిందని, ప్రీ-రివిజన్ యాక్టివిటీస్లో పోలింగ్ కేంద్రాల పున: వ్యవస్థీకరణ, ఎలక్టోరల్ రోల్ వ్యత్యాసాల తొలగింపు, ఫొటో ఓటరు జాబితాలో ఓటర్ల ఫొటోలు స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సెక్షన్స్/పార్ట్స్ పునః నిర్మాణం, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల ఖరారుతో పాటు అనుమతులు పొందుట, 1 నుండి 8 ఫారములు, ముసాయిదా జాబితా తయారుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రివిజన్ యాక్టివిటీస్లోలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురణ, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరించడం, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 2, 2024న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటరు జాబితా సంక్లిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో జాబితా రూపకల్పనకు దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, దివ్యాంగులు ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 500 మంది ఓటర్లకు మించకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గంలో 287, చెన్నూర్ 227, బెల్లంపల్లిలో 227 పోలింగ్ కేంద్రాలలో 741 మంది బూత్ స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, నూతన ఓటరు నమోదు, జాబితాలో



సవరణలు, మార్పులు, తొలగింపులకు ఇప్పటి వరకు 32 వేల దరఖాస్తులు అందగా 21 వేల దరఖాస్తులను పరిష్కరించడం మిగిలిన 8 వేల 400 ధరఖాస్తులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాజాత కార్యక్రమాల ద్వారా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల ద్వారా నూతన ఓటరు నమోదు,సవరణల కొరకు దరఖాస్తుల సంఖ్య పెరిగిందని, కళాశాలల్లో విస్తృత ప్రచారం నిర్వహించి నూతన ఓటరు నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్.-2024లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, సోషల్ మీడియా ద్వారా స్వీప్ యాక్టివిటీస్ కార్యక్రమాలు చేపడుతున్నామని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తు, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పది'కి ప్రత్యేక ప్రణాళిక

## జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం

**ఆదిలాబాదు,జనవరి21,సూర్య మేజర్ న్యూస్ :**

వంద శాతం ఉత్తీర్ణత కోసం తపన.. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ. విద్యార్థులకు పదో తరగతి తొలిమెట్టులాంటిది. వారి బంగారు భవిష్యతు దశ, దిశను నిర్దేశించేది పదో తరగతే. పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పడుతోంది. విద్యార్థుల జీవితంలో విలువైన పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అంటే అనుకున్నంత సులువు కాదు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలను సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా విద్యాశాఖ పక్కా ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబరు చివరి నాటికి సిలబస్ పూర్తి కావడంతో.. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 252 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల తోపాటు ప్రైవేటు,కేజీబీవీ,పాఠశాలలు ఉండగా 10వేల 534 మంది విద్యార్థులు ఈ సారి పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. దీని కోసం విద్యార్థులకు పాఠశాలల్లో ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కాల నిర్ణయ పట్టికతో పాటు ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4.45 గంటల నుంచి 5.45 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఎక్కువ మార్కులు వచ్చేందుకు అవగాహన కల్పిస్తున్నారు. రోజుకో పరీక్ష నిర్వహించి బిట్స్ ఎలా రాయాలో సన్నద్ధం చేయిస్తున్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు. ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో సునాయాసంగా టెస్టులు రాయటమే కాకుండా మొదటి స్లిప్ టెస్టు రంటే ఆపై నిర్వహించే స్లిప్ టెస్టుల్లో ప్రగతి సాధించేందుకు చర్యలు. తీసుకుంటున్నారు. స్లిప్ టెస్టుల ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సులువుగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలపై, ఆబ్జెక్టివ్ ప్రశ్నలు,లఘు తరహా ప్రశ్నలకు సమాదానాలు రాయగలిగే విదంగా ముందుకు సాగుతున్నారు.

### స్నాక్స్ ఎప్పుడు...?

పదో తరగతి విద్యార్థులకు జనవరి రెండో తేదీ నుంచి ఉదయం, సాయంత్రం రెండు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు ప్రత్యేక క్లాస్ నిర్వహిస్తున్నారు. ఉదయం బ్రేక్ఫాస్ట్ పథకం చాలాచోట్ల అమలు కావడం లేదు. మధ్యాహ్నం భోజనం తర్వాత సాయంత్రం ప్రత్యేక క్లాసులో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ఆకలితో టీచర్ చెప్పే క్లాసులు వినడం లేదు. సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న వారికి ప్రభుత్వం త్వరగా నిధులు మంజూరు చేసి స్నాక్స్ అందించాలని విద్యార్థులు కోరుతున్నారు.

### వంద శాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యం -డీఈఓ ప్రణిత

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే పక్కా ప్రణాళికతో ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాము.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా వార్షిక ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించేలా కృషి చేస్తున్నాం.



# స్పష్టమైన ఓటరు జాబితాలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనది

## - ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్



**మంచిర్యాల,జనవరి21,సూర్య మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి. భారతి లక్పతి నాయక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్,



రాహుల్రాజ్, హేమంత్ బొర్కడే, ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు బి. రాహుల్, దీపక్ తివారి, ఫైజన్ అహ్మద్లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఈ క్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేసి స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. 18, 19 సం?లు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024ను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు ముసాయిదా జాబితా స్వీకరించిన అభ్యంతరాలు ఫిర్యాదులను ఫిబ్రవరి 2వ తేదీన పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 500 మంది ఓటర్లు ఉండటంతో పాటు ఒక కుటుంబానికి చెందిన వారందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఓటర్లు తమ ఓటు వినియోగించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోవు పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఓటరు నమోదు, జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు నిర్వహిస్తున్న పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జాబితాలో మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, దివ్యాంగులు ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక

**మంచిర్యాల టౌన్, జనవరి 21,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు రావు వ్యవహరించగా, ముఖ్యఅతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మరియు టీఎన్జీవో ఫారెస్ట్ ఫోరం కేంద్ర సంఘం అధ్యక్షులు పొన్న మల్లయ్య విచ్చేశారు. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. జిల్లా అధ్యక్షులుగా ఏర్రోజుల చంద్రమౌళి, కార్యదర్శిగా పూదరి నరేందర్, అసోసియేట్ అధ్యక్షులుగా కొంక నాగరాజు, కోశాధికారిగా ఎన్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆవునూరి సుమన్, ఏ సత్యనారాయణ, ఈ క్రాంతి కుమార్, బి విద్యాలత సంయుక్త కార్యదర్శులుగా కే పద్మనాభం,దొండ దివాకర్, ఎం కవిత, వరాల శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిమ్మకంటి రాజేష్, ప్రచార



కార్యదర్శిగా వి సత్యనారాయణ, కల్చరల్ సెక్రటరీగా బి అశోక్, కార్యవర్గ సభ్యులుగా వెంకటస్వామి,ఎం సతీష్, పి సురేష్,బి సనంద ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దు శ్రావణ్ కుమార్, టీఎన్జీవో మాజీ కోశాధికారి ఎన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మానవ శాంతి ప్రదాత లెనిన్

## - లెనిన్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

విశ్వ మానవ శాంతి ప్రదాత లెనిన్ అని అయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం. ఎల్) న్యూడెమోక్రసీ ఏరియా కార్యదర్శి దొండ ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద లెనిన్ నూరో వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా దోపిడిదారుల వల్లనే పేదరికం పెరిగి పోతుందని, ఈ దోపిడీ నిర్మూలించడం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమౌతుందని చెప్పిన మహనీయుడన్నారు. లెనిన్ ఆలోచన తోనే నాటి సోవియట్ యూనియన్ నేటి రష్యా అగ్రదేశంగా అభివృద్ధి చెందిందన్నారు. విశ్వ మానవ శాంతి స్థాపనే లక్ష్యంగా పోరాడిన ధీరుడు లెనిన్ అన్నారు. పెద్దప్రజలు సుఖంగా ఉన్నారోజే ఆయనకు నిజమైన నివాళి అర్పినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిమాల్ల ప్రకాశం, శనిగారపు లింగన్న, శంకరి సత్యం, లింగంపల్లి సుధాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన

## నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, జనవరి 21 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని పాక్ పట్ల గ్రామంలో ఆదివారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలతో పట్టేపురం నర్సవ్వ, తల్వేద ముత్యం, మాజీ సర్పంచ్ తోట లింగన్న మరణించడంతో వారి వారి కుటుంబ సభ్యులను నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి, మరణాలకు గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మార గంగారెడ్డి,సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, ముత్యం రెడ్డి,రమణారెడ్డి, జమాల్ తదితరులు ఉన్నారు.



# కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ జనవరి 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా సహకార సంఘం ఎఫ్ఏసిఎస్ నిర్మల్ మార్కెట్ యార్డ్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్గే విధంగా కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు.ప్రస్తుతం క్వింటాల్ కందుల ధర దాదాపు 9000/రూ.ఉండగా, రానున్న రోజుల్లో మరింత విలువ పెరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో రైతులకు, హమాలీలకు మరింత లబ్ది చేకూర్చే విధంగా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వడ్ల కొనుగోలులో గానీ, కందుల కొనుగోలులో గానీ అధికారులు, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది చేతివాటం చూయిస్తే సహించబోమని హెచ్చరించారు. తరుగు పేరుతో, వివిధ కారణాల పేరిట రైతులను మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజుకుమార్ రెడ్డి, అయ్యన్న గారి భూమయ్య, వొడిసెల అర్జున్, సాదం అరవింద్, భూపాల్ రెడ్డి, భూపతి రెడ్డి , రమేష్, వీరేశ్, చంద్రకాంత్, మార గంగారెడ్డి, జమాల్, జుట్టు దినేష్, విలాస్, తిరుమల చారి, కత్తి సుధాకర్ , మార్కెట్ కమిటీ చైర్మన్, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మందమర్రి టౌన్, జనవరి 21, సూర్య మేజర్ న్యూస్.**

ఛండీఘడ్ లో జరిగిన సౌత్ ఏషియన్ సవటే ఫ్రెంచ్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో మందమర్రి మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఛండీఘడ్ లో జరిగిన పోటీలలో మోడల్ పాఠశాల నుండి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్ 14, 42 %ఖ+% అసాట్ (కొట్లాట) విభాగంలో 8 వ తరగతి విద్యార్థి కే.కార్తికేయన్ వెండి పతకం సాధించాడని, అండర్ 17, 45 కిలోల అసాట్ విభాగంలో 10వ తరగతి వరకు విద్యార్థి కే.వంశీకృష్ణ కాంస్య పతకం సాధించారని తెలిపారు. కిక్ బిక్సింగ్ లో రాణించడంతో భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి, కోచ్ రంగు శ్రీనివాస్ లు విద్యార్థులను అభినందించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ సాప పండరి

**కుబీర్,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి కుబీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి,రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ ఆదేశానుసారం గిరిజన పాఠశాలను సందర్శించానని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని అన్నారు.అంతేకాకుండా విద్యార్థుల సంఖ్య తక్కువ కాకుండా విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్మారామ్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భైంసాలో పలు వార్డుల ఇంటిపై "జై శ్రీ రామ్"పెయింటింగ్

**భైంసా,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వార్డ్ నెంబర్ 7,8,9 వీధుల్లోని ప్రతి ఇంటి పైన "జై శ్రీరామ్" అని రాసి,ప్రతి ఒక్కరికి శ్రీరామచంద్రుని పుస్తకము,శ్రీరామ రక్షా స్తోత్రం ను ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ భైంసా పట్టణ అధ్యక్షులు బాలాజీ సూత్రావే మాట్లాడుతూ సుమారుగా 1008 ఇళ్లను సందర్శించి,ప్రతి ఇంటి గోడలపైన జై శ్రీరామ్ అని రాసినట్లు తెలిపారు.అంతేకాకుండా అయోధ్యలో జరిగే బాల రాముని ప్రాణప్రతిష్ట ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని కుటుంబసమేతంగా వీక్షించాలని కాలనీవాసులకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,రామ భక్తులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భైంసా,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో 2005-2006వ సంవత్సరపు 10వ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ రంగాల్లో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అలనాటి మధురస్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు.

## పవిత్ర గంగాజలం సేకరణకు పయనమైన మెస్రం వంశీయులు

- తెల్లని దుస్తులతో ఒకే వర్సలో చెప్పులు లేకుండా కాలినడక పయనం
- 15 రోజులపాటు ఈ పాదయాత్ర కొనసాగింపు
- ఫిబ్రవరి 9న అర్ధరాత్రి మహా పూజలతో
- నాగోబా జాతర ప్రారంభం

**ఇంద్రవెల్లి జనవరి 21 సూర్య మేజర్ న్యూస్:**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ గిరిజన జాతరగా పేరుపొందిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా జాతర మహా పూజలకు కావలసిన పవిత్ర మైన గంగాజలం కోసం మెస్రం వంశీయులు ఆదివారం కాలినడకన బయల్దేరారు. .నాగోబా పూజకు ఉపయోగించే పవిత్రం గంగా జలం కోసం మెస్రం వంశీయులు ఆదివారం సాయంత్రం బయలు దేరారు. ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు చేశారు. అనంతరం



ఖటోడ(పూజారి) హన్మంతు వీపుకు ఝారీ (కలశం) ను వీపుకు భద్రపరిచారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన 22 తెగల మెస్రం వంశీయులు ఖటో డ లు మెస్రం కొసు,ప్రధాన్ జి లు దాదా రావ్,తిరుపతి దర్ముల ఆధ్వర్యములో గంగాజలం కోసం బయలు దేరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఊరి పొలిమేర వరకు సాగ పంపారు.ఆదివారం నాడు కేస్లాపూర్ నుంచి బయలు దేరి కేస్లాగూడ లో బస చేస్తారు.22.1.2024.నా గుంజాలాకు నార్నూర్ మండలములో బస,23 న నాగల్కొండ నార్నూర్ మండలం,24 నాడు గౌరీ జైనూర్ మండలము,25 న గుమ్నూర్ లింగాపూర్ మండలములో బస,26 న ఇస్లాంపూర్ జన్నారాం మండలములో బస,27 న మల్లాపూర్ దస్తురాబాద్ లో బసచేస్తారు.28 న హాస్తిన మడుగులోని పవిత్ర గోదావరికు చేరుకుంటారు.ఇలా నియమ నిష్ఠలతో కాళ్ళకు చెప్పులు ధరించకుండా వివిధ గ్రామాల పొలిమేరలో బస చేస్తూ గోదావరి నది వరకు చేరుకుంటారు.28.1.2024 నాడు గోదావరి నది వద్ద వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం



పూజలు చేసి కలశములో పవిత్ర గంగా జలం తో తిరుగు ప్రయాణం చేసి ఉట్నూర్ కు చేరుకుంటారు.అక్కడి నుంచి 30 న ఇంద్రవెల్లి మండలం దొడంద కు చేరుకుని బస చేస్తూ,వచ్చే నెల 5 న ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుంటారు. 6 న కేస్లాపూర్ లోని మర్రిచెట్టువద్దకు చేరుకుని మోదుగు చెట్టుకు గంగాజలం కలశాన్ని భద్ర పరుస్తారు.నాగోబా పూజ అయ్యే వరకు మర్రి చెట్టు వద్దనే సేదతీరుతారు. సేకరించిన పవిత్రమైన గంగాజలంతో ఫిబ్రవరి 9న అమావాస్య రోజు అర్ధరాత్రి నగోబాను అభిషేకం చేసి మహా పూజలతో జాతర ప్రారంభిస్తారు.

## భైంసాలో పోలీసులు ఆధ్వర్యంలో శాంతి సమావేశం

**భైంసా,జనవరి 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం శాంతి సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోధ్యాలో జరిగే బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా భైంసా పట్టణ ప్రజలు శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని సూచించారు.అదేవిధంగా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పి సుభాష్ క్రాంతి లాల్ పాటిల్,భైంసా టౌన్ సిఐ రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

